

మురళీకృష్ణా ఎంటర్‌ప్రైజెస్

పిచ్చోడి పెళ్లి

దర్శకత్వం: కె.యస్.రెడ్డి నిర్మాత: కె.మురళీకృష్ణ

తెరవెనుక

కథ, మాటలు :	పిసిశెట్టి
పాటలు :	ఆరుద్ర, కొసరాజు, గోపి
నేపథ్యగానం :	పి. సుశీల, ఎస్. జానకి, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం
సంగీతం :	సత్యం
పాటలు రికార్డింగ్	స్వామినాధన్ (విజయా గార్డెన్స్) కోటేశ్వరరావు (జెమిని)
రీ-రికార్డింగ్ :	స్వామినాథన్ (విజయా గార్డెన్స్)
ఛాయాగ్రహణం :	బి. ఎన్. హరిదాస్ (ఎస్.ఐ.సి.ఏ)
కూర్పు :	బి. కందస్వామి
కళ :	బి. యన్. కృష్ణ
స్టిల్స్ :	గంగాధర్
స్టంట్స్	ఎ ఆర్. భాషా
పబ్లిసిటీ ;	ఎ. ఎస్. మూర్తి
ప్రెస్ రిలేషన్స్ ;	భరద్వాజ
దుస్తులు ;	వెంకటేశ్వరరావు
మేకప్ ;	సాంబయ్య, కృష్ణ, మాధవరావు, సి. మాధవరావు
కేశాలంకరణ ;	తానారపు భాస్కరరావు
అసోసియేట్ డైరెక్టర్ ;	ఎస్. పి. రంగారావు
అవుట్‌డోర్ యూనిట్ ;	శారదా ఎంటర్‌ప్రైజెస్
సెట్ ప్రాపర్టీస్ ;	సినీ డెకార్స్
జూనియర్ ఆర్టిస్టుసప్లయర్స్;	రాముడు – భీముడు

నిర్వహణ ; కె. ప్రకాశ్ రెడ్డి

నిర్మాత : **కె. మురళీకృష్ణ**

స్క్రీన్‌ప్లే, దర్శకత్వం ; **కె. యస్. రెడ్డి**

శ్రీ పద్మనాభ, విజయవాడ-3

కథ : ప్రపంచంలో ప్రతి అనర్థానికీ మూలకారణం డబ్బు ! ఆ డబ్బు కోసం ఎన్నో ఘోరాలు జరుగుతూ వుంటాయి. లక్షాధికారి మాధవరావు మొదటి భార్య గోపీని కని చనిపోతే, రెండవ భార్యగా దుర్గమ్మ ఆ యిల్లు చేరింది. మాధవరావు మరణ సమయంలో ఆస్థంతా సవతికొడుకు పేర రాశాడని ఆక్రోశంతో మందుల మారయ్య మూలయ్యతో కుట్ర చేసి గోపిని దాదాపు పిచ్చివాణ్ణిచేసి ఆస్థిమీద అధికారం సంపాయించింది.

దుర్గమ్మ కూతురు సరోజ ఆయుర్వేద నిధి సాగరయ్య రెండవ కొడుకు రాముని ప్రేమించింది. అయితే మూలయ్య ప్రబోధంతో, దుర్గమ్మ సాగరయ్య కూతురు రాధను పిచ్చి గోపీకి యిచ్చి పెళ్ళిచేస్తేనే తన కూతురు సరోజను రాముకి యిస్తానంది. ఆ విషయంలో సాగరయ్య పెదకొడుకు వాసు, సాగరయ్యల మధ్య చెలరేగిన సంఘర్షణ కుటుంబ విచ్ఛిత్తికి దారి తియ్యబోగా రాధ పిచ్చివాణ్ణి పెళ్ళి చేసుకోటానికి యిష్టపడి ఆ అనర్థాన్నుండి కాపాడింది

పిచ్చిగోపి భార్యగా, దుర్గమ్మ కోడలుగా వచ్చిన రాధ చేసిన ప్రతి మంచిపని దుర్గమ్మ విమర్శకు కారణం అయింది సరోజను ప్రేమించి పెళ్ళిచేసుకున్న రాము ప్రతిక్షణం తన చెల్లెలు పడుతున్న కష్టాల్ని వూహించుకొని జీవితానందాన్ని అనుభవించలేకపోతే, మతి స్థిమితంలేని మనిషిలో తన జీవితాన్ని సాధ్యమైనంతవరకూ ఆనందమయం చేసుకోటానికి ప్రయత్నించింది రాధ. అయితే తను తండ్రి దగ్గర నేర్చుకున్న వైద్య విద్యతో భర్తను మామూలు మనిషిని చేసుకోటానికి రాధ చేసిన ప్రయత్నాలన్నీ విఫలం చేసింది దుర్గమ్మ.

పులిమీద పుట్రలా వచ్చిపడ్డాడు దుర్గమ్మ చెల్లెలి కొడుకు హరి. వెర్రివాడి భార్య వాడకట్టుకంతా వదిన అనే అపోహతో రాధ జీవితాన్ని నాశనం చెయ్యటానికి ప్రయత్నించాడు అయితే ఆ ప్రణాళిక ఎదురు తిరిగేసరికి, ఆ నింద రాధమీద మోపాడు. నిజానిజాలు గ్రహించలేని దివాంధం దుర్గమ్మ అర్ధరాత్రి రాధను యింట్లోంచి వెళ్ళగొట్టింది

అబల, అమాయకురాలు అసహాయంగా యింట్లోంచి గంపెడు నిందతో వెళ్ళగొట్టబడ్డ రాధ గతేమయింది ? ప్రపంచంలో మంచికి విలువలేదా ? అడుగడుగునా హృదయాన్ని కదిలించే సంఘటనలతో నిండిన "పిచ్చోడి పెళ్లి" చూసి మీరే తెలుసుకోండి.

★ పాటలు ★

పాట 1 — రచన : శ్రీ యం. గోపి

పాడినవారు : శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం,
శ్రీమతి ఎస్. జానకి, అండ్ కోరస్

అతడు : రోషమున్నా, వేషమున్నా,
ఒగరూ, పొగరూవున్నా ఆడది ఆడదే చంద్రవదనా

ఆమె : యోగులైనా, భోగులైనా
ఎంతటి వారలైనా కాంతల దాసులే కుర్రవాడా ॥రోష॥

అతడు : ఆడదానివై పుట్టినందుకు అణుకువ కావాలమ్మీ
తాళికట్టు సమయంలో తల వంచే తీరాలమ్మీ

ఆమె : ఆనాడైనా ఏడడుగులు మాతోనే నడవాలబ్బీ
కొంగు పట్టుకొని తిరిగే బుద్ధి అప్పుడే తెలిసేనబ్బీ ॥రోష॥

ఆమె : తల్లి పాలు తాగాకే నువ్వింత వాడివైనావు
నువు తండ్రివి కావాలన్నా మేము లేక కాలేవూ

అతడు : తల్లి పదవిని మీకిచ్చేదీ మగవాళ్ళనే బొమ్మా
ఆ తల్లికికూడా కొడుకులేనిదే పుట్టగతులు లేవమ్మా ॥రోష॥

ఆమె : ముల్లోకాలను నడిపించేదీ ఆదిశక్తియేకాదా ?
ఆమెకు భయపడి ఆదిశంకరుడు సగమైనాడా లేదా ?

అతడు : ప్రకృతి సగమై పురుషుడు సగమై నిలిచినప్పుడే అందం
సృష్టి అంతటా కనిపించేదీ ఒకటేలే సమధర్మం

పాట 2

రచన : శ్రీ యం. గోపి

పాడినవారు శ్రీమతి పి. సుశీల

ఏయ్ ! నన్ను చూశావంటే ....
ఊహూం! చెయ్యి వేశావంటే ....
నా ఒళ్ళు నేనే మరచిపోతానోయి పోగ్గానా .... ॥ఏయ్॥

రేయంతా నీ కౌగిలిలో కరిగిస్తావు
పగలంతా కలలో నువ్వే కనిపిస్తావు
కౌగిలిలోగాని, కలలోగాని, నిన్ను రమ్మన్నానా
నన్నింత చేస్తావని కలగన్నానా ఆ హాహాఁ హాఁ ॥ఏయ్॥

మల్లెపూలు వయసుతోటి చెలగాడేను
చలిగాలులు కోరికలను ఉసిగొలిపేను
ఓర్చుండలేను, నిలువలేను, నిను చూడకపోతే
పలుకనీదు, పాడుసిగ్గు నిన్ను చూస్తుంటే ఆహాఁ హాఁ ॥ఏయ్॥

పాట 3

రచన : శ్రీ ఆరుద్ర

పాడినవారు : శ్రీ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం అండ్ పార్టీ

దేవుడు చేసిన పెళ్ళియిదే
ఆ దేవుని లీలయిదే –
కలకలలాడే నవ్వులవేళ
కన్నీరెందుకో – ఈ కన్నీరెందుకో ॥దేవుడు॥

పుట్టిన యింటి పుణ్యముగా
యిక మెట్టిన యిల్లే స్వర్గముగా
చేపట్టిన వానితో పయనమిదే
తన వారంతా మనసారా
దీవన లొసగే తరుణమిదే ॥దేవుడు॥

గదిలో పూవ్వులు విరిశాయి
పెదవుల నవ్వులు మెరిశాయి
మనసులు తెలిసే వేళయిదే
మమకారం ఒకచోట —
అనురాగం ఒకచోట
మరువజాలని రేయి యిదే ॥దేవుడు॥

పాట 4

రచన : శ్రీ కొసరాజు
పాడినవారు యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

వచ్చినవాడు ఫల్గుణుడు
అవశ్యముగెల్తుమనంగరాదు .. ఊం !
ఏడుస్తావా ఏడుస్తావా హిచ్చోచహాయీ,
ఎవ్వరు ఏమన్నారే బుజ్జమ్మాయి !
నిన్ను ఎవ్వరు ఏమన్నారే బుజ్జమ్మాయి !
ళళళళ హాయీ ! ॥ఏడు॥

సీతను తెచ్చిన రావణాసురుని,
హనుమంతుడిలా పట్టేస్తాను
చితక చితక బాదేస్తాను
చింతకాయ పచ్చడి చేస్తాను
బస్తీమే సవ్వాల్ వాణ్ణి, నే
గొయ్యి తీసి పాతేస్తాను. ॥ఏడు॥

ఒకడు బాగా వున్నాడంటే,
పక్కవాడు ఏడుస్తాడు
కట్నం ఎక్కువ గిట్టకపోతే
చదివించిన వాడేడుస్తాడు

ఎందుకు నువ్వేడుస్తావు ?
నన్నెందుకు ఏడిపిస్తావు ?
ఒక్కసారి నాకోసం నవ్వు ?
నాపైలేదా నీకు లవ్వు ||ఏడు||

పాట 5

రచన శ్రీ యం. గోపి

పాడినవారు : శ్రీమతి జానకి అండ్ పార్టీ

వలపొచ్చిందమ్మో పిల్లకి వలపొచ్చిందే
వయసొస్తే ఏమౌతుందో తెలిసొచ్చింది
చీటికిమాటికి తనలోతానే ఇస్సు, రుస్సు రంటూవుంది ||వల||

నిద్దురలోకూడా సిగ్గు లొలుకుతుంటదీ
పొద్దంతా అద్దంకాడే సరిపెడతానంటదీ
మగవాడి గాలి తగిలినా, ఒళ్ళంతా కందుతున్నది
ఆడకంటికైనా ఎంతో మోజు రేపుతున్నది ||వల||

కుర్రదాని సూపే కిందు మీదు సేస్తదీ
దాని రూపు సూస్తే - మనసు మరిగి పోతదీ
కాలు కదిపి గంతువేసినా, కన్నుగీటి చెయ్యి చాపినా
ఉన్నదంతా ఏస్తేగానీ, నిను కదలి పోనీదయ్యా ||వల||

తెరపైన

రాజబాబు, రామకృష్ణ

గుమ్మడి, గిరిబాబు, అల్లు రామలింగయ్య

కొమ్మినేని శేషగిరిరావు, పినిశెట్టి

కీ॥ శే॥ డాక్టర్ రమేష్, టైగర్ ప్రకాష్

పింజల భాస్కరరావు

విజయనిర్మల, సూర్యకాంతం

వై. విజయ, సుధ, అపర్ణ

సురభి బాలసరస్వతి, బేబి వరలక్ష్మి

నృత్యాలు ;

టి. రాజేశ్వరి - లక్ష్మి

లీజ్ రైట్స్

ఆంధ్ర	శ్రీ బాలాజీ ఎంటర్‌ప్రైజెస్ (విజయవాడ) (శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలు మినహా)
శ్రీకాకుళం విశాఖపట్నం	సోమనాథ్ కమ్మర్షియల్ కార్పొరేషన్ (చోడవరం)
సీడెడ్ మైసూరు	నటేశ్ ఫిల్మ్ ఎక్స్చేంజ్ (బళ్లారి)
నైజాం ;	సౌజన్య ఫిలిమ్స్
ఒరిస్సా ;	శ్రీ భవానీశంకర్ ఫిల్మ్స్ (ఖర్గపూర్)